ప్రజాశక్తి

బుధవారం 16 నవంబర్ 2022

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

విశాఖలో డెంగీ డేంజర్ బెల్

- రాష్ట్ర కేసుల్లో 20 శాతం ఇక్కడే
- నిద్రాణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్వర పీడితులు



ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలో అత్యధిక డెంగీ కేసుల్లో విశాఖ జిల్లాయే రికార్డు స్థానంలో ఉంది. కేసుల లోడు పెరుగుతున్నా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిద్రాణ స్థితిలోనే ఉండడం గమనార్హం. అత్యంత వేగంగా జనాభా పెరుగుతున్న నగరాల జాబితాలో విశాఖ ప్రథమ స్థానంలో ఉంది. చదరపు కిలోమీటరుకు అత్యధికంగా జనాభాగల నగరమిదే. సచివాలయ వ్యవస్థను ఎపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత సైతం వైద్య ఆరోగ్య సిబ్బంది పనితీరు మార లేదు. నానాటికీ తీసికట్టుగా ఉండడం కేసుల పెరుగుదలను పట్టిచూపుతోంది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోకీ విశాఖలో 965 కేసులు అత్యధికంగా అంటే 20 శాతంపైగా కేసులు ఇక్కడే వస్తుండడం 'డెంగీ డేంజర్ బెల్' మోగిస్తుందనడానికి తార్కాణం. విపరీతమైన కడుపులో నొప్పి, జ్వరం తదితర రుగ్మతలతో ఆసుపత్రులన్నీ కిటకిటలాడుతున్నాయి. సరైన వైద్య సాయం విశాఖ నగరంలో వార్డులు, వాడల్లో అందడం లేదు. ప్రైవేట్ ఆసుపత్రులకు అత్యధిక సొమ్మును సామాన్య ప్రజలు ఈ వ్యాధులతో కట్టబెట్టబెట్టాల్సి వస్తోంది.

కేసులు, వ్యాధుల నమోదు ఇలా..

రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల 79,531 పరీక్షలు జరగ్గా 5231 డెంగీ కేసులు బయటపడ్డాయి. డెంగీ పాజిటివిటీ రేటు రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 6.5 శాతం ఉండగా విశాఖ జిల్లాలో 15 శాతానికిపైగా నమోదైంది. విశాఖ జిల్లాలో 6097 టెస్టులు జరపగా 965 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. నవంబర్ 13 వరకూ ఈ వివరాలు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వెల్లడయ్యాయి. 2021లో రాష్ట్రంలో 4760 కేసులు డిటెక్ట్ చేయబడ్డాయి. అయితే 2020-21లో కోవిడ్‌పై పూర్తిగా వైద్య ఆరోగ్య శాఖ పనిచేసింది. సరాసరి ఐదు వేలులోపే ప్రతి ఏటా ఉండే డెంగీ కేసులు పట్టణీకరణ, నగరీకరణ వల్ల పెరిగాయి. దీనికితోడు వైద్య ఆరోగ్య శాఖ పనితీరు మిగతా 2లో..



ఊబర్ కార్యాలయాన్ని ముట్టడించి నినాదాలు చేస్తున్న డ్రైవర్లు

మా సమస్యలను పరిష్కరించండి

ఊబర్ కార్యాలయాన్ని ముట్టడించిన డ్రైవర్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఊబర్ డ్రైవర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలని విశాఖ క్యాబ్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు బి.జగన్, ప్రధాన కార్యదర్శి పి.శ్రీరాములు డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో ఊబర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊబర్ యాప్‌లకు విశాఖపట్నంలో 4 వేల మంది లింకై ఉన్నారన్నారు. యాజమాన్యం ఏడు సంవత్సరాల నుంచి క్యాబ్ డ్రైవర్లను అనేక ఇబ్బందులకు గురి చేస్తోందని తెలిపారు. గతంలో డిటిసి దగ్గర అంగీకరించిన అంశాలను కూడా అమలు చేయకుండా వ్యవహరిస్తున్నారన్నారు. దీంతో కారు ఓనర్లు, డ్రైవర్లు ఇబ్బందులు పడుతూ ఏదైనా సమస్య వస్తే ఎవరితో మాట్లాడాలో కూడా చెప్పుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఊబర్ మేనేజ్‌మెంట్‌కి సంబంధించి ఎవ్వరూ వైజాగ్‌లో ఉండటం లేదన్నారు. డ్రైవర్లకు సమస్య వస్తే ఎవరితో చెప్పుకోవాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు. ఇక్కడ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించగలిగే మేనేజ్‌మెంట్ తమకు కావాలన్నారు. ఊబర్ రైడ్‌పై కమిషన్ చట్టం ప్రకారం 20 శాతం మాత్రమే తీసుకోవాలన్నారు, అయితే 40 శాతం వరకు తీసుకుంటున్నారని, మిగతా 2లో..

ఘనంగా గిరిజన గౌరవ దినోత్సవం

▶ వార్త మెయిన్‌లో..

కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఉపాధికి గండి

▶ వార్త మెయిన్‌లో..

ముదపాకలో మహిళ ఆత్మహత్య

▶ వార్త మెయిన్‌లో..



విశాఖ నగరంలో కృష్ణ చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పిస్తున్న అభిమానులు

సూపర్‌స్టార్ కృష్ణకు ఘన నివాళి

కడసారి చూసేందుకు హైదరాబాద్ వెళ్లిన అభిమానులు

వార్త 2లో..

నేడు కౌలు రైతుల సంఘం మహాసభ

- అనకాపల్లిలో ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా నాలుగో మహాసభ దొడ్డి రామునాయుడు కార్మిక, కర్షక భవన్‌లో బుధవారం జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం కౌలుదారీ చట్ట సవరణ చేసిన తరువాత కౌలు రైతుల సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో జరుగుతున్న ఈ మహాసభకు ప్రాధాన్యత వుంది. 2010లో ఏర్పాటైన సంఘం కౌలురైతుల సమస్యలపై జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహించింది. కౌలురైతుల చట్ట సవరణతో వారి పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అయింది. భూ యజమానుల ఆమోదంతో నిమిత్తంలేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరుచేసే పద్ధతికి బదులు యాజమానుల ఆమోదం తప్పనిసరిచేసింది ప్రభుత్వం. ఈ నిబంధనలతో జిల్లాలో 50 వేలు కౌలు రైతు కుటుంబాలున్నప్పటికీ 2,500 మందికి మించి గుర్తింపుకార్డులు లభించలేదు. యజమానులు ఆమోదం తెలపకపోవడంతో గుర్తింపు కార్డులు మంజూరుకాక ప్రభుత్వపరంగా ఏ సహాయమూ కౌలు రైతు పొందలేకపోతున్నాడు. విత్తనాలు, ఎరువులు మొదలుకొని పంట రుణాలు, దెబ్బతిన్న పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ, నష్ట పరిహారం వంటివి అందక నష్టపోతున్నాడు. రైతు భరోసా వర్తించడంలేదు. పంట పెట్టుబడులకు బ్యాంకు రుణాలు అందక ప్రయివేటు వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు అప్పులు తెస్తున్నారు. పెట్టుబడులు, కౌలుకు సరిపడా పంట రాకపోవడంతో అప్పులపాలైన కౌలురైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జిల్లాలోని మునగపాక, కశింకోట, చోడవరం, యలమంచిలి మండలాల్లో మిగతా 2లో..

జయప్రదం చేయండి



భూ యాజమానుల ఆమోదంతో నిమిత్తంలేకుండా పంట నమోదు ఆధారంగా కౌలు రైతులకు గుర్తింపుకార్డులు మంజూరుచేసి ప్రభుత్వ పరమైన సదుపాయాలు వారికి అందేలా చట్టసవరణ చేయాలి. ఆత్మహత్యలకు పాల్పడ్డ కౌలురైతుల కుటుంబాలన్నింటికీ పరిహారం చెల్లించాలి. మూతేసిన మూడు సహకార చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించి, నాలుగింటినీ ఆధునీకరించాలి. కొత్త వంగడాల సృష్టికి అవసరమైన నిధులు చెరుకు పరిశోధన కేంద్రానికి విడుదల చేయాలి. మహాసభకు వంద మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. కౌలు రైతుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించనున్నాం. ఈ మహాసభను జయప్రదం చేయాలి.

ఎ.బాలకృష్ణ, ఎపి కౌలు రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి

సూపర్ స్టార్ కృష్ణకు ఘన నివాళి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : తెలుగు చలన చిత్ర రంగ వినీలాకాశంలో ధ్రువ తారగా నిలిచి, మంగళవారం కన్నుమూసిన సూపర్ స్టార్ కృష్ణకు విశాఖలోని కళాకారులు సంతాపం ప్రకటించారు. మంగళవారం సాయంత్రం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సూపర్ స్టార్ కృష్ణకు కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ దాదాపు ఐదు దశాబ్దాల పాటు తెలుగు సినీ రంగానికి మకుటం లేని మహారాజులా వెలుగొందిన కృష్ణ మతి సినీ ప్రపంచానికే కాక యావత్ కళా లోకానికి తీరని లోటని అన్నారు. జేమ్స్ బాండ్ చిత్రాలను, కౌబాయ్ తరహా చిత్రాలను, సినిమా స్కోప్, 70 ఎంఎం సినిమాలను తెలుగు పరిశ్రమకు పరిచయం చేసిన ఘనత కృష్ణకే దక్కుతుందన్నారు. ఆధ్యాతికవేత్త ఎంవి.రాజశేఖర్ మాట్లాడుతూ కృష్ణ నటించిన అల్లూరి సీతారామరాజు, మోసగాళ్లకు మోసగాడు, గూడచారి 116 లాంటి చిత్రాలు ఎప్పటికీ ప్రేక్షక హృదయాల్లో నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎస్ఎస్ఎన్.రాజు, కళారంగ ప్రముఖులు జెఎంఆర్ నెహ్రూ, పల్లా బాబ్జి, రైల్వే ప్రసాద్, టి.రాధారాణి, ఎస్.సత్యనారాయణ, లిఖిత, చొక్కాకుల రాంబాబు, జెఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : కృష్ణ మరణం సినీ ఇండస్ట్రీతో పాటు యావత్ తెలుగు జాతికి తీరని లోటని టిటిడి చైర్మన్, వైసిపి విశాఖ ప్రాంతీయ సమన్వయకర్త వైవి.సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం మద్దిల పాలెంలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లా డుతూ ఆంధ్రుల అభిమాన నటుడు లేరనే విషాదకర వార్త తనను కలచి వేసిందన్నారు.



హైదరాబాద్ బయలుదేరిన కృష్ణ అభిమానులు

కడసారి చూసేందుకు బయలుదేరిన అభిమానులు

సరస్వతి పార్కు జంక్షన్, జగదాంబ జంక్షన్, డైమండ్ పార్కు, కొబ్బరి తోట, పండా వీధి ఏరియాల్లో కృష్ణకు ఘన నివాళ్లర్పిస్తూ సంతాప సభలు జరిగాయి. అనంతరం కృష్ణ పార్థివ దేహాన్ని కడసారి చూసేందుకు విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు ఆయన అభిమానులు రెండు బస్సుల్లో వెళ్ళారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో విశాఖ సిటీ కృష్ణ మహేష్ ఫ్యాన్స్ అభిమానులు, విశాఖ సిటీ వైడ్ ఫ్యాన్స్ వైస్ చైర్మన్, వైసిపి సీనియర్ నాయకులు సంపంగి శ్రీనివాసరావు, గాజుల వెంకట్రావు, డప్పా రమణ, కమల్ కుమార్ ఉన్నారు.

IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATHI.
A.S.No.161/2017
Appeal Suit to revise the Judgement/ decree in O.S.No.135/2010, dt: 17-11-2016 on the file of VI ADDL. DISTRICT & SESSIONS JUDGE, AT: VISAKHAPATNAM.

Between:
Viyyapu Apparao .... Appellant/s
And
Kantimahanthi Padmavathi & another ...Respondent/s

NOTICE

To,
R-1: Kantimahanthi Padmavathi, W/o late Janardhan Patro, aged about 67 years, Hindu, House wife R/o. D.No.11-151, Chandi Nagar, Simhachalam, Visakhapatnam-530028.
R-2: Kantimahanthi Chandrika, W/o. Sri Narendra, aged about 36 years, Hindu, House wife, R/o D.No.11-151, Chandi Nagar, Simhachalam, Visakhapatnam-530028.

Take Notice that an appeal from the above decree/order has been presented by the above named appellant/petitioner and registered in this court. Several notices addressed to No.1 & 2 of you returned unserved. Therefore, the Hon'ble High Court of Andhra Pradesh at Amaravathi vide its orders in I.A.No.1/2017 (ASMP No.973/2017 Dt. 05-09-2022 and Dt.14-10-2022 ordered to issue notice by way of publication in Prajasakti daily news paper and posted the matter for your appearance to Dt.**30-11-2022.** Hence you are hereby required to put appearance either personally or through advocate on or before Dt. **30-11-2022** If no appearance is entered on your behalf by yourself, your pleader, or someone by law authorized to act for you in this appeal it will be heard and decided in your absence.

(By Order of the Hon'ble Court of Andhra Pradesh, Amaravathi)
PAPPU SRINIVASARAO, Advocate
Flat No.1110, MAPLE Raintreepark Apartments-522508.
Guntur District., **Cell :9848032935.**

అచ్చియ్యమ్మ ఆత్మహత్యపై సమగ్ర విచారణ

- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - పెందుర్తి, కలెక్టరేట్ : పెందుర్తి మండలం ముదపాక పంచాయతీ గోవిందపురం గ్రామంలో కడియాల అచ్చియ్యమ్మ ఆత్మహత్య చేసుకొని చనిపోయిన సంఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి, ఆమె మరణానికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.జగన్, పెందుర్తి జోన్ కార్యదర్శి బి.రమణి మంగళవారం డిమాండ్ చేశారు. ఇదే కుటుంబంలో రెండు నెలలు క్రితం సారిపల్లి సోమేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. రెండు సెంట్లు భూమి కోసం వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకం వల్ల కోర్టులో వివాదం నడుస్తోందని తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు స్థానిక అధికారులు నోటీస్ ఇవ్వడంతో అచ్చియ్యమ్మ ఆందోళనకు గురైందన్నారు. మరోవైపు వైసిపి నాయకుల వేధింపులు కూడా కారణమయ్యాయన్నారు. ఈ ఆత్మహత్య సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ పెందుర్తి సిఐకి వినతిపత్రం అందజేశారు. నిందితులపై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లావణ్య, అనంతలక్ష్మి, అప్పలనాయుడు, సింహాచలం పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఈ నెల 14 నుంచి 20 వరకు జరుగుతున్న అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా చైల్డ్ రైట్స్ అండ్ యు (క్రై) సంస్థ, స్టే ఫ్రీ సహకారంతో రూపొందించిన మెన్స్ట్రు పీడియా పుస్తకాన్ని ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కౌమార బాలికలకు వారి హక్కులు, ఆరోగ్యంపై అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉదన్నారు. ధరణి సోషల్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి బి.హరి వెంకట రమణ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE, AT : VISAKHAPATNAM
I.A.332/2021 in O.S.139/2013

Between:
Sri Pentakota Ramu Naidu (died) & 12 others ...Petitioners
And:
Sri Koruvada Nageswara Rao & 5 others ... Respondents

NOTICE

To,
Respondent No.6 :
Kum. Koruvada Surya Kalavathi, D/o. late Koruvada Trinadha Rao, D.No.37-3-17, Gajapathinagar, Kancharapalem, Visakhapatnam.

Please take notice that the petitioners filed the above application for setting aside the abatement in bringing the legal representatives of the deceased 2nd respondent, and the same is coming up for appearance **29-11-2022**, therefore you are requested to attend before the Court on that day at **10:30 A.M.,** either in person or your counsel, else the matter will be decided in you absence.

(By Order of the Hon'ble Court)
N. SAI KRISHNA,
Advocate
Visakhapatnam,
Cell:8143261769

IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
O.S. 905/2020

Between:
State Bank of India, SME Centre, Maharanipeta, Visakhapatnam, Rep. by its Manager ... Plaintiff
And:
M/s. Jaganmayi International, Rep. by its Proprietor Perina Masthanaiah ... Defendant

SUMMONS

To,
The Defendant :
M/s. Jaganmayi International, Rep. by its Proprietor Perina Masthanaiah, S/o. Chowdaramma, Business, Hindu, aged 41 years, R/at D.No.3-299-12, Gollavanipalem, Aganampudi, Visakhapatnam-530046.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of loan amount with subsequent interest and costs and other relief's. You are hereby summoned to appear in the above Court in person or through a Pleader duly instructed, and the matter stands posted to **28-11-2022** at **10:30 A.M** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
Smt. **L.V. RAMANI,** Advocate,
Visakhapatnam. **Cell: 9491331924.**

IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
O.S.1086/2020

Between :
State Bank of India, SME Centre, Maharanipeta, Visakhapatnam, Rep. by its Manager ... Plaintiff
And:
Rayaipilli Adinarayana ...Defendant

SUMMONS

To,
The Defendant :
Rayaipilli Adinarayana, S/o. Satyam, Hindu, aged 35 years, R/at D.No.16-510/1, Sivaji Nagar-2, Sector-5, Near Mutyalamma Temple, Arilova, Visakhapatnam-530040.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of loan amount with subsequent interest and costs and other relief's. You are hereby summoned to appear in the above Court in person or through a Pleader duly instructed, and the matter stands posted to **28-11-2022** at **10:30 A.M** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
Smt. **L.V. RAMANI,** Advocate,
Visakhapatnam. **Cell: 9491331924.**

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
S.O.P. 37/2022

Between:
1. Kasa Durga Rajeswari
2. Kasa Rishitha Sree
3. Kasa Venkat Sasank

... Petitioners
And:
Nil ... Respondent

GENERAL NOTICE

The public in general are hereby informed that the above named petitioners filed the above petition to issue Succession Certificate in favour of the petitioners enabling them to transfer the schedule mentioned Reliance General Insurance claim amount in their names, which stands stands in the name of the deceased Kasa Bangaru Raju who died on 28-06-2021. The above matter stands posted to **28-11-2022.** Therefore the public in general are hereby informed that if anyone having objections in the above matter, please appear before the Hon'ble Court on **28-11-2022** at about **10:30 A.M.** and intimate the objections, failing which the matter will be decided exparte in your absence.

(By Order of the Hon'ble Court)
P. RAMA RAO,
N. RAVI SEKHAR
P.S. RAVI CHANDRA RAO
Advocates
Visakhapatnam,
Cell: 9440590149.

మొదటి పేజీ తరువాయి..

విశాఖలో డెంగీ డేంజర్ బెల్

సరిగాలేదు. డెంగీ ప్రమాదంపై సరైన ప్రచారం నిర్వహించలేదు. 'తిలాపాపం తలాపిడికెడు' అన్న చందాన గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ (జివిఎంసి) పాత్ర కూడా దీంట్లో ప్రస్ఫుటంగా ఉంది. వార్డుల్లో స్ప్రే చేసే పని కానరాకుండా పోతోంది. దోమలను లార్వా దశలోనే నిర్మూలించాలంటే స్ప్రే అనేది పక్కాగా జరగాలి. ఇంటింటి సర్వేకు జనగణమన పలికినట్లు స్పష్టమవుతోంది. ఫ్రిజ్‌లు, పూల కుండీలు, ఆర్నమెంటల్ ప్లాంట్స్, నీటి డ్రమ్ములు డెంగీ, ఇతర వ్యాధికారక దోమల వ్యాప్తికి కారణంగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా చూసినప్పుడు 2015లో 3150 కేసులు మాత్రమే ఉండగా 2020లో మాత్రం అత్యల్పంగా 925 నమోదు అయ్యాయి. 2022 నవంబర్ 13 నాటికి 5200 పైచిలుకు పెరిగిపోయాయి. ఉమ్మడి విశాఖ జిల్లాలో చూసుకుంటే నవంబర్ 13 నాటికి అనకాపల్లిలో 1962 మందికి పరీక్షలు జరపగా 206 డెంగీ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. అల్లూరి జిల్లాలో 1023 టెస్టులకుగానూ 39 కేసులు మాత్రమే వచ్చాయి. విశాలంగా ఉండే చోట కేసులు ఉండవనడానికి అల్లూరి జిల్లాయే తార్కాణం. నగరీకరణ పెరుగుతున్న విశాఖకు డెంగీ ముప్పు పొంచి వుందన్నది తాజా లెక్కల ద్వారా స్పష్టమవుతోంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఇతర ఆరోగ్యశాఖాధికారులు మేల్కొనకపోతే నగర ప్రజానీకం ప్రమాదంలో పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నేడు కౌలు రైతుల సంఘం మహాసభ

12 మంది కౌలురైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్యలకు పాల్పడ్డ కౌలురైతు కుటుంబానికి పరిహారం చెల్లించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపడంలేదు.

కౌలురైతు సంఘం చొరవ తీసుకొని పనిచేసిన చోట, అధికార యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చిన చోట చనిపోయిన కౌలురైతుల కుటుంబాలకు పరిహారం లభించింది. నాలుగు సహకార చక్కెర ఫ్యాక్టరీల్లో ప్రభుత్వం మూడింటిని మూతేసింది. ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా చేసేందుకు కటింగ్ ఆర్డర్ పేర ఇచ్చి, బిల్లు తన ఖాతాలో జమ చేస్తుండడంతో, బిల్లు కోసం యజమాని చుట్టూ కౌలు రైతులు తిరుగుతున్న విచారకర పరిస్థితి నెలకొంది. బెల్లం తయారీ రైతులకు సరైన గిట్టుబాటు కల్పించడంలేదు. పంటల నుంచి ఆదాయాలు సరిగా రాక, పాడి పశువులను పెంచుకొని బతుకుదామన్న వారికి ప్రభుత్వ ప్రోత్సాహం లేదు. డెయిరీలు చెల్లిస్తున్న లీటర్ ధరకు ప్రోత్సాహకంగా నాలుగు రూపాయలు చొప్పున చెల్లిస్తామని ఎన్నికల ముందు మాటిచ్చిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పైసా ప్రోత్సాహం ఇవ్వలేదు. కౌలు రైతులు జిల్లాలో ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభ చర్చించి కార్యాచరణ రూపొందించనుంది. ఈ మహాసభకు ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

మా సమస్యలను పరిష్కరించండి

ఇది అన్యాయమని అన్నారు. ఊబర్ కస్టమర్ బుకింగ్ యాప్‌లో కస్టమర్‌కి క్యాబ్ మాత్రమే చూపించాలన్నారు. ఊబర్ కస్టమర్ యాప్‌లో క్యాబ్, ఆటో, బైక్ చూపిస్తున్నారని చెప్పారు. డ్రైవర్‌పై కస్టమర్ ఫిర్యాదు చేస్తే వైజాగ్‌లో ఉన్న ఊబర్ కార్యాలయానికి డ్రైవర్‌ను పిలిచి విచారణ చేసిన తరువాత మాత్రమే అతని మీద చర్యలు తీసుకోవాలన్నారు. నైట్ ఫెయిర్స్ 50 శాతం ఇవ్వాలని, అవుట్ స్టేషన్ రేట్లు పెంచాలని కోరారు. ఊబర్ మేనేజర్ యశ్వంత్‌ను తొలగించి డ్రైవర్ల సమస్యలను పరిష్కరించగలిగే మేనేజర్ కావాలన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్, కమిటీ సభ్యులు పోలి నాయుడు, అబ్బాయి, శ్రీనివాస్, శ్రీను, ప్రసాద్, లక్ష్మీ నారాయణ, శరత్, అప్పలరాజు, ఆనంద్, శివ, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్ హరి వెంకట కుమారి

జన జాగృతి పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఉత్తరాంధ్ర బిసి సంఘాల కన్వీనర్ డాక్టర్ సనపల లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గంలోని బిసిల మేలు కోరుతూ డిసెంబర్ 14 నుంచి మొదలు పెడుతున్న జన జాగృతి పాదయాత్ర పోస్టర్‌ను మంగళవారం ఉదయం వైసిపి కార్యాలయంలో జివిఎంసి మేయర్ హరి వెంకట కుమారి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిసిల అభ్యున్నతికి లక్ష్మీ నరసింహ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాదయాత్రలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గీతం వర్సిటీతో 'ఎక్విటీగ్రూప్' ఒప్పందం

ప్రజాశక్తి -మధురవాడ : వైద్య రంగంలో ప్రాధాన్యత సంతరించుకుంటున్న మెడికల్ స్క్రైబింగ్ (వైద్య నివేదిక తయారీ)పై భారతీయ విద్యార్థులకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఈ రంగంలో ప్రఖ్యాతి గాంచిన ఎక్విటీగ్రూప్ (ఎక్విటీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) సంస్థ మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఎక్విటీగ్రూప్ అధ్యక్షుడు కాశ్యప్ జోషి, సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లతో కూడిన బృందంతో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి, స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ పి.రామారావు, అసోసియేట్ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఎక్విటీగ్రూప్ అధ్యక్షుడు కాశ్యప్ జోషి మాట్లాడుతూ, మెడికల్ స్క్రైబింగ్‌కు అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. ఒక్క అమెరికాలోనే తమ సంస్థ తరుపున 30 వేల మంది పనిచేస్తున్నారని తెలిపారు. వైద్య రంగంలో ఆరోగ్య వివరాలను ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డింగ్ రూపంలో నమోదు చేయడం మెడికల్ డాక్యుమెంటేషన్‌గా పేర్కొంటారని దీనికి శిక్షణ పొందిన వారు అవసరమని పేర్కొన్నారు. వైద్యులు రోగులతో మాట్లాడే సమయంలో వివరాలను వైద్య నివేదిక రూపంలో తయారు చేసి (మెడికల్ స్క్రైబింగ్) అందించడం ద్వారా వైద్యులపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఎక్విటీ గ్రూప్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుబ్రమణ్య శర్మ మాట్లాడుతూ 2021-22 విద్యా సంవత్సరంలో గీతం నుంచి 20 మంది విద్యార్థులను తమ ప్రాంగణ నియామకాలలో ఎంపిక చేసామని తెలిపారు.

అప్పన్న ఆలయంలో తదియారాధన


సింహాచలం: అప్పన్న ఆలయంలో తదియారాధనను మంగళవారం స్థానాచార్యులు గోపాల్, అర్చకులు కర్రీ సీతారామాచార్యులు ప్రారంభించారు. తదియరాధన విశేషాలను వారు వివరించారు. ప్రతి ఏటా మాదిరిగానే కార్తీకమాసంలో నిర్వహించే కార్తీక సమారాధన సహపంక్తి భోజనం ఆలయ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఇఒ ఎ.వెంకటేశ్వరరావు ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తదియారాధనలో పాల్గొన్నారు. ఆయనను ట్రస్ట్ బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, దినేష్ రాజ్, దొడ్డి రమణ, శ్రీదేవివర్మ, రాజేశ్వరి, రామలక్ష్మి తదితరులు సత్కరించారు.

అగ్నిమాపక శకటాల మరమ్మతుకు సాయం

ప్రజాశక్తి - తగరపువలస : జిల్లాలోని అగ్నిమాపక శకటాల మరమ్మతులకు దివీస్ సంస్థ రూ.6.50లక్షలు ఆర్థిక సాయం అందజేసింది. ఈ మేరకు స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో జిల్లా అధికారి కె.మోహనరావుకు చెక్కును దివీస్ ప్రతినిధులు అందించారు. దివీస్ యాజమాన్యానికి మోహనరావు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా ఇక్కడ కొత్త భవనం నిర్మాణంలో సంస్థ సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టివలస అగ్నిమాపక శాఖాధికారి జి.శ్రీనివాసరాజు, దివీస్ సేఫ్టీ అధికారి చంద్రశేఖర్, సిఎస్ఆర్ విభాగం మేనేజర్ డి.సురేష్‌కుమార్, శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు

మయోపియా నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ఆరిలోవ : చిన్నారుల్లో ఎక్కువగా వచ్చే మయోపియా కంటి వ్యాధిని నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణంలో గల నిమ్మగడ్డ ప్రసాద్ చిల్డ్రన్ ఐ కేర్ సెంటర్ వైద్యులు వీరేంద్ర సచ్‌దేవా సూచించారు. బాలల నేత్ర సంరక్షణా వారోత్సవాల్లో భాగంగా పిల్లల్లో వచ్చే మయోపియా వ్యాధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై అవగాహన కార్యక్రమాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సదర్భంగా డాక్టర్ వీరేంద్ర సచ్‌దేవా, డాక్టర్ స్నేహల్, డాక్టర్ విశ్వత్ మాట్లాడుతూ, ప్రస్తుతం మయోపియా వ్యాధి వేగంగా పెరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో పెరిగిన డిజిటల్ ఎక్స్‌పోజర్, ఇంట్లోనే ఉంటున్న జీవనశైలి, కోవిడ్ -19 మహమ్మారి ప్రభావం, మితి మీరిన హోం వర్క్ తదితర కారణాలతో పిల్లలు మయోపియా వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందన్నారు. తక్కువ సమయం నిద్రపోవడం, పోషకాహార లోపం కూడా మయోపియా అభివృద్ధికి ప్రధాన కారణాలేన్నారు. 2050 నాటికి భారతదేశంలోని పట్టణ ప్రాంతాలలో 10 మంది పిల్లల్లో 5 గురికి మయోపియా వచ్చే



మయోపియా వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

అవకాశం ఉందన్నారు. డిజిటల్ స్క్రీన్ చూసే సమయం తగ్గించడం, ఆరుబయట కార్యక్రమాలను ప్రోత్సహించడం, పాఠశాలల్లో 60 నిమిషాలు విరామ సమయం పాటించడం, శారీరక వ్యాయామానికి ఒక పీరియడ్ కేటాయించడం చేయాలని సూచించారు. నిమ్మగడ్డ ప్రసాద్ పిల్లల కంటి ఆసుపత్రిలో దీనికి సమర్ధవంతంగా చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు.

ఆగని అనధికార సెల్లార్ నిర్మాణం


సబ్ సెల్లార్ కోసం గోతులు

ప్రజాశక్తి - ఆరిలోవ : హనుమంతువాక జాతీయరహదారిని ఆనుకొని పశుసంవర్ధక శాఖ ఉద్యోగులకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ఇందులో 19వ నెంబరు ప్లాట్ యజమాని ఇంటి నిర్మాణం చేపట్టారు. 267 చదరుపు గజాల స్థలంలో సబ్ సెల్లార్ నిర్మాణం కోసం లోతుగా గొయ్యి తవ్వించారు. మట్టి తొలగిస్తుండగా చుట్ట పక్కల ఉన్న ఇంటి నిర్మాణాలు దెబ్బతిన్నాయి. దీంతో బాధితులు జివిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినా నిర్మాణ పనులు ఆపకపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. నిబంధనల ప్రకారం 267 గజాల స్థలంలో సబ్ సెల్లార్ నిర్మాణానికి అనుమతులు లేవు. దీనిపై టౌన్‌ప్లానింగ్ డిసిపి పద్మజను వివరణ కోరగా.. ఈ వివాదం తమ దృష్టికి వచ్చిందని, ఆ స్థలంలో సబ్ సెల్లార్ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. సెల్లార్‌కు తీసిన గోతులను పూడ్చిపెడతామని తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

ప్రజాశక్తి-మధురవాడ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటరీ, సచివాలయ సిబ్బంది ప్రజలను చైతన్య పరచాలని, ప్రజలు కూడా సహకరించాలని 7వ వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ కోరారు. వార్డు పరిధిలోని వాంబే కాలనిలో మంగళవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పలు రోగాలను నివారించవచ్చని తెలిపారు. నీటి నిల్వల్లో దోమలు వృద్ధి చెందుతాయన్న విషయాన్ని గమనించి వారంలో ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు.


సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ

జోనల్ కమిషనర్ బి.రాము మాట్లాడుతూ, పారిశుధ్య సిబ్బంది ప్రతి ఇంటి నుంచీ తడి, పొడి, ప్రమాదకర చెత్తను సేకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు పిళ్లా వెంకటరావు, వార్డు వైసిపి అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వరిలో యాజమాన్య పద్ధతులపై శిక్షణ


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి శారదా ప్రియాంక

ప్రజాశక్తి - ఆనందపురం : వరి పంటలో మేలైన యాజమాన్య పద్ధతులపై మండలంలోని బోని గ్రామంలో శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణలో ఎంపిపి డాక్టర్ మజ్జి శారదా ప్రియాంక మాట్లాడుతూ, రైతులు ఆధునిక పద్ధతులను అవలంభించి వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. జిల్లా వ్యవసాయాధికారి కె.అప్పలస్వామి మాట్లాడుతూ, 122 మంది రైతులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 250 ఎకరాల విస్తీర్ణంలో మేలైన యాజమాన్య పద్ధతులను ఆచరించినట్లు చెప్పారు. మంగళవారం 65 మంది రైతులకు, బుధవారం 57 మంది రైతులకు శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బోని అప్పలనాయుడు, స్థానిక సర్పంచ్ బోని అప్పలకొండ, నాయకులు బోని సన్యాసినాయుడు, మజ్జి వెంకటరావు, ప్రకృతి సేద్యం డిపిఎం ఎ.మోహనరావు, జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ సిహెచ్.సుబ్రమణ్యం, భీమునిపట్నం ఎడిఎ బి.విజయ్‌ప్రసాద్, స్థానిక వ్యవసాయశాఖాధికారి సిహెచ్.సంధ్య రత్నప్రభ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి -ఎస్ రాయవరం :మండలంలోని పెట్టుగోళ్ళపల్లి నక్కపల్లి రహదారిలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. పెట్టుగోళ్ళపల్లి గ్రామానికి చెందిన కురందాసు నరసింహామూర్తి నక్కపల్లిలో పని ముగించుకుని బైక్‌పై వస్తుండగా, నక్కపల్లి వైపు వెళ్తున్న ఆటో బలంగా ఢీకొట్టింది. దీంతో తల రోడ్డుకుకొట్టుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. యస్ రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -గాజువాక : విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన బానోజీతోటలో మంగళవారం చోటుచేసుకుంది. న్యూపోర్టు పోలీసుల కథనం ప్రకారం... భానోజీతోటకు చెందిన గోవింద కేబుల్ టెక్నిషియన్‌గా పనిచేస్తున్నాడు. భానోజీతోట రోడ్డు నెంబర్-2లో స్తంభం వద్ద ఆంప్లిఫైర్‌ను శుభ్రం చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అడవివరం హైస్కూల్లో చోరీ

ప్రజాశక్తి-సింహాచలం: అడివరం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థుల తాగునీరు అవసరాలు, మరుగుదొడ్ల నిమిత్తం ఏర్పాటుచేసిన స్టీల్ ట్యాప్‌లను దొంగలు తస్కరించుకుపోయారు. సుమారు 60 ట్యాప్‌లను దొంగిలించినట్లు ప్రధానోపాధ్యాయులు ఏమంది పైడిరాజు గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటలా స్థలానికి వచ్చి పరిశీలించి కేసు నమోదు చేశారు.

దొంగతనం కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గత నెల 26వ తేదీ అర్ధరాత్రి పెందుర్తి మండలం చీమలాపల్లి గ్రామంలో యువతిని గాయపరిచి దొంగతనానికి పాల్పడ్డ జార్ఖండ్‌కు చెందిన నలుగురిని నగర పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం సాయంత్రం పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డిసిపి జి.నాగన్న ఆ కేసు వివరాలను మీడియాకు తెలిపారు. ఆ రోజు అర్ధరాత్రి ఆళ్ల అప్పారావు ఇంట్లోకి కొందరు దుండగులు ప్రవేశించి కోడలు లావణ్యపై కత్తితో దాడి చేసి రూ.5 వేల నగదు, రెండు వాచీలను తస్కరించారు. బాధితుడు అప్పారావు ఫిర్యాదు మేరకు కేసు విచారణ సాగింది. జార్ఖండ్ నుంచి పనుల నిమిత్తం వచ్చిన నలుగురు వ్యక్తులు ఈ దొంగతనానికి పాల్పడినట్టు గుర్తించారు. దీంతో సుకుర్ సింగ్, లక్ష్మణ్ కచ్చావా సహా ఇద్దరు మైనర్లను పోలీసులు అరెస్టు చేశారు.


కంచాలు పంపిణీ చేస్తున్న శైలజ

స్టీల్ కంచాల పంపిణీ

ప్రజాశక్తి- భీమునిపట్నం : రెండో వార్డు పరిధి రాయిపాలెం జివిఎంసి ఉన్నత పాఠశాలకు చెందిన బయోలాజికల్ సైన్స్ టీచర్ బి.శైలజ ఆర్థిక సాయంతో పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి రూ.12,500 విలువైన స్టీల్ కంచాలు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.రాధాకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఎన్ఎంఎంఎస్ ఫీజు గడువు పొడిగింపు

ప్రజాశక్తి - ఆరిలోవ : 2022 -23 విద్యా సంవత్సరంలో జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ గడువును నవంబరు 25 వరకు పొడిగించినట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో గల ప్రభుత్వ పరీక్షల వెబ్ సైట్ www.bse.ap.gov.in ను సంప్రదించాలని సూచించారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు పాండురంగాపురం కాలనీకి చెందిన ఎస్‌కె.నాగూర్(47) సోమవారం పచ్చకామెర్ల వ్యాధితో మృతి చెందడంతో వైఎస్ఆర్‌బ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేలు మృతుని భార్యకు వార్డు వైసిపి అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ మంగళవారం అందజేశారు. మిగతా మొత్తం నామిని బ్యాంకు ఖాతాకు జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ మమత, వైసిపి నాయకులు బేతా దుర్గారావు, వెంకటరెడ్డి, గోవిందు, బాబూరావు, పాండ్రంకి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు కలిసికట్టుగా సన్నద్ధంకండి

'ఉత్తరం' నాయకులతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎన్నికలు 16 నెలల్లో రానున్నాయని, వాటిని ఎదుర్కొనేందుకు అందరూ కలిసికట్టుగా సిద్ధం కావాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ ముఖ్య నాయకులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పారు. ఉత్తర నియోజకవర్గం ముఖ్య నాయకులతో తాడేపల్లిలో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 16 నెలలంటే చాలా కాలం ఉందని అనుకోవద్దన్నారు. ఎలాంటి విభేదాలున్నా వాటిని పక్కనపెట్టి అందరూ కలిసికట్టుగా అడుగులు వేయాలని చెప్పారు. రాష్ట్రంలో పరిపాలన పారదర్శకంగా సాగుతుందన్నారు. వివక్షకు, లంచాలకు ఆస్కారం లేకుండా పేదలకు పథకాలు అందిస్తున్నామని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 98 శాతం పైచిలుకు హామీలను నెరవేర్చామన్నారు. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 76 శాతం ఇళ్లల్లో మన పథకాలు కనిపిస్తున్నాయన్నారు. దాదాపు 1.05 లక్షల ఇళ్లు ఉంటే 80 వేల ఇళ్లకు పథకాలు అందాయని తెలిపారు. ప్రతిగడపకూ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి వారి ఆశీస్సులు పొందాలని చెప్పారు. అనంతరం నియోజకవర్గంలోని సమస్యలను విన్నారు. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేసినట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



జగన్మోహన్‌రెడ్డికి జ్ఞాపికను అందిస్తున్న కెకె.రాజు

ఘనంగా బిర్సా ముండా జయంతి

ప్రజాశక్తి-ఉక్కునగరం : కూర్మన్నపాలెం కూడలిలో మంగళవారం బిర్సా ముండా 147వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండా విగ్రహానికి నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్టీల్ వైఎస్ఆర్‌టియుసి ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప మాట్లాడుతూ, ఆదివాసీ హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు బిర్సా ముండా అన్నారు. బ్రిటిష్ వారిని సైతం గడగడలాడించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.అప్పలరాజు, కున్నా బిక్షం, డి.రమేష్, బి.రామకృష్ణ, కె.రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

సెయిల్‌తో సమానంగా జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం : సెయిల్‌తో సమానంగా ఉక్కు కార్మికులకు వేతనాలు ఇప్పించేందుకు యాజమాన్యంపై ఒత్తిడి చేయాలని ఎన్‌జెసిఎస్ కార్మిక సంఘాలను టిఎన్‌టియుసి అధ్యక్షులు ఎమ్‌కె.రెడ్డి కోరారు. ఉక్కునగరంలోని టిఎన్‌టియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, కార్మిక సంఘాలు ఐక్యంగా యాజమాన్యంపై ఒత్తిడి పెంచాలన్నారు. మొల్ల ప్రకాష్ యాదవ్, కరణం అప్పారావు, కోరిబిలి అప్పారావు, కోన సింహాచలం మాట్లాడుతూ, నిర్వాసితులకు అన్ని కాంట్రాక్టు ఉద్యోగాలలో 50 శాతం ఉపాధి కల్పించే బాధ్యత ఉక్కు యాజమాన్యమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బొడ్డు పైడిరాజు, కరణం సత్యారావు, పాండురంగ జయ రాజు, మామిడి అప్పారావు, బొడ్డు రమణ, సమ్మిడి రాజు, కరణం సురేష్, బాలయోగి, ఉరుకూటి అప్పలరాజు, పాల్గొన్నారు.


వారపుసంతను ప్రారంభిస్తున్న రాజుయాదవ్, నక్క కృష్ణ తదితరులు

వారపు సంత ప్రారంభం

ప్రజాశక్తి-విశాఖపట్నం : అక్కయ్యపాలెం ప్రాంతంలోని సత్యసాయినగర్‌లో వారపు సంతను గ్రామ అధ్యక్షులు కారుకొండ రాజుయాదవ్ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం ఫుట్ పాత్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నక్క కృష్ణ మాట్లాడుతూ, సత్యసాయినగర్, వరహగిరికాలనీ, గణేష్‌నగర్, నరసింహనగర్, పోర్టు క్వార్టర్స్, సింగలమ్మపురం, సింహగిరి కాలనీ, శాంతినగర్ గ్రామ ప్రజలు ఈ సంతను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు లింగంపల్లి రవిశంకర్, వాసుపల్లి ఎల్లాజీరావు, తిప్పాన ఆదినారాయణ, పైడి బాబు, కె.కనకరాజు, తిప్పాన దాలినాయుడు, యు.రమణ, వి.వెంకటేశ్వరరావు, జి.శ్రీనివాసు పాల్గొన్నారు.

నేడు ప్రపంచ సిఒపిడి డే

ప్రజాశక్తి-గాజువాక : ప్రపంచ సిఒపిడి దినోత్సవాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు కిమ్స్ ఐకాన్ పల్మనాలజిస్ట్ డాక్టర్ కెఎస్.ఫణీంద్రకుమార్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది సిఒపిడి గురించి అవగాహన లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సిఒపిడి అనేది ఊపిరితిత్తుల నుంచి వాయుప్రసరణకు ఆటంకం, ఊపిరితిత్తులు, రక్తనాళాలకు నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఊపిరితిత్తులు కాలక్రమేణా మరింత దెబ్బతినడంతో శ్వాస తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. దీంతో ఏటా ప్రపంచ వ్యాప్తంగా 30 లక్షల మంది మరణిస్తున్నారని వివరించారు. ధూమపానం, వాయు కాలుష్యం, బయో మాస్ ఫ్యూయల్ ఎక్స్‌పోజర్, సేంద్రీయ, అకర్బన ధూళి, రసాయన పొగల బారినపడేవారికి ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కఫం రావడం, శ్వాస ఆడకపోవడం, గురక, ఛాతి బిగుతు, అలసటతో దగ్గు లక్షణాలు కనిపిస్తే సిఒపిడిగా అనుమానించి వైద్యులను సంప్రదించాలని సూచించారు.

గొల్లవిల్లివానిపాలెంలో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-పెందుర్తి : 95వ వార్డు పరిధి గొల్లవిల్లివానిపాలెంలో జివిఎంసి కమిషనర్ రాజాబాబు మంగళవారం పర్యటించారు. స్థానిక సమస్యలను ప్రజలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రెయినేజీలు, కాలువలు, రోడ్ల సమస్యలు ఉన్నాయని, వాటిని త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. తడి,పొడి చెత్తపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్యనాయుడు, కార్పొరేటర్ దేవుడు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఆనందపురం : మండలంలోని చందక, గొట్టిపల్లి, బోని, పొడుగుపాలెం, ఆనందపురం సుఖీభవ లే-అవుట్ ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎఇ సురేష్‌కుమార్ తెలిపారు. ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

'పవన్‌పై బొత్స విమర్శలు విడ్డూరం'

ప్రజాశక్తి-సీతమ్మధార : మున్సిపల్ మంత్రిగా ఉన్న సమయంలో బొత్స సత్యనారాయణ అనేక స్కాములకు పాల్పడ్డారని, అటువంటి వ్యక్తి నేడు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని జనసేన పిఎసి సభ్యులు కోన తాతారావు మండిపడ్డారు. పౌర గ్రంథాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. లంచాలు తీసుకొని వోక్స్ వ్యాగన్ కంపెనీ రాష్ట్రానికి రాకుండా వెనక్కి పంపించింది ఎవరో అందరికీ తెలిసిందే అన్నారు. మున్సిపల్ మంత్రిగా ఉన్న హయాంలో బొత్స సత్యనారాయణ రూ.370 కోట్ల టిడిఆర్ స్కామ్ చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అటువంటి కుంభకోణాల వ్యక్తి పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానికి జగన్మోహన్‌రెడ్డి, విజయమ్మ కారణమని కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు బొత్స ఆరోపించారని, వైసిపి జెలు పార్టీ అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు వైసిపిలో ఉండి పవన్ కల్యాణ్‌ను విమర్శిస్తున్నారని తెలిపారు. విశాఖలో బొత్స గ్యాంగ్ భూ దోపిడీ చేస్తోందన్నారు. హయగ్రీవ, దసపల్లా, కాకినాడ భూ కుంభకోణాల్లో బొత్స మనుషులు ఉన్నారని ఆరోపించారు. చోడవరం జనసేన ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్.రాజు మాట్లాడుతూ, పవన్ కల్యాణ్ విజయనగరం జిల్లాలో జగనన్న ఇళ్ల కోసం వేసిన నాలుగు ఎకరాల లే-అవుట్లు పరిశీలించి వాస్తవాలు చెబితే బొత్స అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బొత్స చీపురుపల్లిలో ఓటమి తర్వాత దొంగల పార్టీలో చేరారని విమర్శించారు. జనసేన ఉత్తర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పసుపులేటి ఉషాకిరణ్ మాట్లాడుతూ, పవన్ కల్యాణ్ విజయనగరం వస్తే బొత్స కోటలు బద్దలవుతాయని భయపడుతున్నారన్నారు. ఈ సమావేశంలో జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ పాల్గొన్నారు.

గీతంలో గూగుల్ డెవలపర్ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి -మధురవాడ : సమాచార సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులు, నూతన పోకడలపై యువతలో అవగాహన పెంచడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా "డెవ్ ఫెస్ట్-2022" పేరిట గూగుల్ డెవలపర్ కాన్ఫరెన్స్‌ను మంగళవారం నిర్వహించారు. నగరంలోని వివిధ కళాశాలల నుంచి దాదాపు 500 మంది యువతీ యువకులు హాజరయ్యారు. ఉమెన్ టెక్ మేకర్స్, గూగుల్ డెవలపర్స్ గ్రూప్ విశాఖ ప్రతినిధి వి.ఉషారమణి పర్యవేక్షణలో పలువురు నిపుణులు హాజరై గూగుల్ ఆధారంగా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూతన అవకాశాలపై జరిగిన చర్చా గోష్టిలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఇండియా అదనపు డైరక్టర్ బి.సురేష్, ఆంధ్రప్రదేశ్ ఐటి అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ కొసరాజు, గీతం కెరీర్ సర్వీసెస్ అసోసియేట్ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్, గాయత్రి విద్యా పరిషత్ ఇంకుబేషన్ సెంటర్ డైరక్టర్ డాక్టర్ ఎస్.రవిశంకర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంకుబేషన్ సెంటర్ సిఇఒ రవి ఈశ్వరపు, కార్యక్రమ కో-ఆర్డినేటర్ బి.వికాస్ ప్రసంగించారు. స్టార్టప్ ఏర్పాటుకు గల అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టులకు గల ప్రాధాన్యతను వివరించారు.

రహదారి భద్రతలో భాగస్వామ్యం

ప్రజాశక్తి-కంచరపాలెం : రహదారి భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కంచరపాలెం సిఐ ఎస్.విజయకుమార్ కోరారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల బారిన పడి చాలామంది ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించకపోవడం వల్లే మరణాలకు కారణమవుతున్నాయని అభిప్రాయపడ్డారు. పిల్లలకు వాహనాలను ఇవ్వడం ప్రమాదకరమని, దీనిపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచరపాలెం ఎస్ఐలు దివ్యభారతి, ఎస్‌కె సమీర్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి


సెయింట్ ఆన్స్ పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

ప్రజాశక్తి -యంత్రాంగం

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు.

భీమునిపట్నం : జివిఎంసి ఉన్నత పాఠశాలలో మంగళవారం పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయాధికారి ఎస్.మహేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవరుచు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పలు అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు

ములగాడ : సెయింట్ ఆన్స్ కళాశాల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ జానీస్ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థినులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ పుస్తకాల వివరాలను విద్యార్థులకు గ్రంథాలయాధికారి శిరీష, అధ్యాపకులు వివరించారు.

సింహాచలం: అడవివరం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను అడవివరం సహకార పరపతి సంఘం అధ్యక్షులు కర్రి అప్పలస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుస్తక పఠనం వల్ల విజ్ఞానం వస్తుందన్నారు. గ్రంథాలయాధికారి నరసింహం అభ్యర్థన మేరకు గ్రంథాలయానికి కుర్చీలను అందించేందుకు కర్రి అప్పలస్వామి అంగీకరించారు. ఈ కార్యక్రమంలో కొలుసు గురునాధరావు, రీడర్స్ ఫోరం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, రామకృష్ణ, ఏడుకొండలు, బాలు పాల్గొన్నారు.

సీతమ్మధార : పౌర గ్రంథాలయంలో బాలల చిత్ర ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మహాభారతంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. గ్రంథాలయ కార్యదర్శి డివి.సూర్యారావు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే పిల్లలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అధ్యక్షులు డాక్టర్ సనపనేని విజయ్ కుమార్, కార్యదర్శి డిఎస్.వర్మ, వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు నరవ ప్రకాశరావు, శ్రీకృష్ణ విజయ మందిర్ విద్యార్థులు పాల్గొన్నారు.


అడవివరం శాఖా గ్రంథాలయంలో పుస్తక పఠనం

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమం

ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అప్పారావు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు అన్నారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా మంగళవారం తిమ్మరాజుపేట గ్రామంలో రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు గిట్టుబాటు ధర లేకపోవడంతో పెట్టిన పెట్టుబడి రాక రైతులు ఆర్థికంగా నష్టపోయిన మానసికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. డిసెంబర్ నెలలో కేరళలో ఆలిండియా కిసాన్ సభ జాతీయ మహాసభ జరుగుతుందని, దీనికి మద్దతుకు దేశంలోని లక్ష గ్రామాల్లో రైతు సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. మహాసభ సందర్భంగా ఈనెల 16న అనకాపల్లి దొడ్డి రామునాయుడు భవనంలోనూ, 23న విశాఖపట్నంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలోనూ వ్యవసాయ రంగం-సహకార సంఘాల పాత్ర అన్న అంశంపై సెమినార్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సెమినార్‌లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, రాష్ట్ర రైతు నాయకులు పాల్గొంటారని, రైతాంగం అధిక సంఖ్యలో హాజరై వీటిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు సరగడం రామునాకయుడు, కర్రి నాగేశ్వరరావు, కర్రి రాము, బి.వెంకటరమణ, భాస్కరరావు, పెంటకోట వీరునాయుడు పాల్గొన్నారు.

ఎఐకెఎస్ జెండా ఆవిష్కరణ

కె.కోటపాడు : గిరిజనోద్యమ నేత బిర్సా ముండా జయంతి వేడుకలతో పాటు అఖిలభారత కిసాన్ సభ 35వ మహాసభ సందర్భంగా మండలంలోని వి.సంతపాలెం, సూరెడ్డిపాలెం గ్రామాల్లో మంగళవారం ఎఐకెఎస్ జెండాలను ఎపి రైతు సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కోశాధికారి గండి నాయినబాబు మాట్లాడుతూ ఉచిత విద్యుత్తు కొనసాగించాలని, రైతు ఆత్మహత్యలు నిరోధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రొంగలి ముత్యాల నాయుడు, నాయకులు ఎర్ర దేవుడు, ఆదినారాయణ, సూరెడ్డి అప్పలనాయుడు, బోను శ్రీరామ్మూర్తి, లెక్కల రాము పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణ చేసి నినాదాలుచేస్తున్న రైతు సంఘం నాయకులు



మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం నాయకులు కుమార్

నేడు పెన్షనర్ల విద్రోహ దినం

ప్రజాశక్తి- అనకాపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్లకు చేస్తున్న అన్యాయంపై ఈనెల 16న విశాఖపట్నం జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద పెన్షనర్ల విద్రోహ దినం నిర్వహించనున్నట్టు పెన్షనర్ల సంఘం విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి కెపి.కుమార్ తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళవారం సిఐటియు నాయకులు కాళ్ళ తేలయ్య బాబు అధ్యక్షతన ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 7, 8 తేదీల్లో ఢిల్లీలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఆర్.రంగారావు, సిహెచ్.సదానందరావు, బివి రమణబాబు, దాడి పైడిరాజు, కౌలు రైతు సంఘం నేత ఎ.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రంగబాబుకు సాహితీ పురస్కారం అందజేస్తున్న సిఐ తదితరులు

రంగబాబుకు సాహితీ పురస్కారం

ప్రజాశక్తి- అనకాపల్లి : ప్రముఖ కథా రచయిత గొంతిన రంగబాబుకు సిద్ధార్థ కల్చరల్ ఆత్మీయ సాహితీ పురస్కారం లభించింది. 55వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శాఖ వీధి గ్రంథాలయంలో మంగళవారం ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాములమ్మ మాట్లాడుతూ రంగబాబు తమ రచనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పుతూ ఎన్నో బహుమతులు గెలుచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సాహితీ మిత్రులు ఇమ్మడిశెట్టి చక్రపాణి, కోయిలాడ రామ్మోహన్‌రావు, బుద్ధ వీరు నాయుడు, కెఎన్ఇ.శ్రీనివాసరావు, కోరాడ అప్పలరాజు, వజ్రపు త్రినాధరావు, రచయిత్రి అమర జ్యోతి, సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బల్ల నాగభూషణం, గ్రంథాలయ అధికారి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తొలగింపు చర్యలపై స్థానికుల నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక లక్ష్మీదేవి పేట పాత్రుడు కాలనీలో రహదారుల ఆక్రమణలు ఉన్నాయన్న ఫిర్యాదులతో వాటిని తొలగించడానికి వెళ్లిన అధికారులకు స్థానికుల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమైంది. జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానికేతరుడు ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుతో అధికారులు ఎలా వచ్చారని స్థానికులు నిలదీశారు. గతంలో కూడా సదరు వ్యక్తి ఇచ్చిన తప్పుడు ఫిర్యాదులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో అధికారులు ఫిర్యాదుదారున్ని మందలించి అక్కడ నుంచి వెళ్ళిపోయారు.

పాడి రైతుల సంక్షేమమే హెరిటేజ్ లక్ష్యం

డెయిరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి



డెయిరీ అధికారులతో మాట్లాడుతున్న నారా బ్రాహ్మణి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

పాల రైతుల సంక్షేమమే లక్ష్యంగా హెరిటేజ్ డెయిరీ సేవలు అందిస్తుందని హెరిటేజ్ డెయిరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి అన్నారు. మండలంలోని పద్మరాజుపేట హెరిటేజ్ డెయిరీ బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌ను మంగళవారం ఆమె సందర్శించారు. డెయిరీ సిబ్బందితో పాల ఉత్పత్తులు, రైతులు, పశువులు తదితర వాటిపై ఆమె చర్చించారు. ఈ సందర్భంగా ప్లాంట్లో కల్పించిన సౌకర్యాలు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ అందిస్తున్న సేవలను పాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాడి రైతులకు డెయిరీ ద్వారా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డెయిరీ ప్రోక్యూర్‌మెంట్ హెడ్ ఎస్.రామ్మోహన్‌రావు, జోనల్ మేనేజర్ వి.దివాకర్ రావు, రీజనల్ మేనేజర్ పి.నాగ అప్పారావు, స్థానిక మేనేజర్ కూండ్రపు శేషు, ఆపరేటర్ వై.ప్రసాద్ ల్యాబ్ అసిస్టెంట్ వి.నానాజీ పాల్గొన్నారు.

త్వరితగతిన పశువులకు వ్యాక్సినేషన్

ప్రజాశక్తి-వడ్డాది

పశువులకు లంపీ స్కిన్ వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని చోడవరం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ టి.చిన్నంనాయుడు సిబ్బందిని ఆదేశించారు. బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట, మంగళాపురం గ్రామాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆవు, ఆవు పెయ్యలకు తప్పనిసరిగా టీకాలు వేయాలన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.శివకుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపల్

కరాటేలో సెయింట్ జాన్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కశింకోట : హైదరాబాద్‌లో కేశవ్ గౌడ్ ఆధ్వర్యంలో రెండవ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీల్లో కశింకోట సెయింట్ జాన్స్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పాఠశాలకు చెందిన జి.చిదివిలాస్, సిహెచ్.యాక్షత్, సారనాథ్ బంగారు పతకాలు సాధించారు. వీరిని మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ మహేష్, అకాడమిక్ ఇన్‌ఛార్జి రూపానంద్, కరాటే కోచ్ సూరి అప్పారావు అభినందించారు.



కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కృష్ణ మృతి సినీ రంగానికి తీరని లోటు

ప్రజాశక్తి-అనకాపల్లి : సూపర్ స్టార్ కృష్ణ మృతి సినీ రంగానికి తీరని లోటని అనకాపల్లి సినీ హీరోల అభిమానుల ఐక్యవేదిక నాయకులు అన్నారు. సినీ హీరో కృష్ణ అభిమాన సంఘం నాయకులు ఆళ్ల మాధవ ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షులు మళ్ల సురేంద్ర, వైసిపి నాయకులు కొణతాల మురళీకృష్ణ, ఏపీ హెల్పింగ్ హాండ్స్ కన్వీనర్ పి.చందు, పి.కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

కంటి శస్త్ర చికిత్సలకు 27 మంది తరలింపు

ప్రజాశక్తి-దేవరపల్లి : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం వైయస్సార్ కంటి వెలుగు పథకంలో భాగంగా, విశాఖ రీజనల్ కంటి వైద్య ఆసుపత్రి వారు కంటి పరీక్షలు చేసి, శస్త్ర చికిత్సల కోసం 27 మందిని ఎంపిక చేశారు. వారిని విశాఖ రీజనల్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి రవితేజ మాట్లాడుతూ ఎంపిక చేసిన వారికి శస్త్ర చికిత్స చేసిన అనంతరం నేరుగా వారి గ్రామానికి తరలించడం జరుగుతుందని చెప్పారు. వారికి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు కె.భవాని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

16వ రోజు కొనసాగిన ఎన్ఎఓబి నిర్వాసితుల ఆందోళన



ఆందోళన చేస్తున్న ఎన్ఎఓబి నిర్వాసితులు

ప్రజాశక్తి -రాంబిల్లి

సమస్యలను పరిష్కరించకుంటే తక్షణమే పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నేవల్ బేస్ నిర్వాసితుల జెఎసి నాయకులు స్పష్టం చేశారు. నేవీ మెయిన్ గేట్ ముందు ప్రత్యామ్నాయ నావికా స్థావరం (ఎన్ఎఓబి) నిర్వాసితులు చేపట్టిన ఆందోళన మంగళవారం నాటికి 16వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వేలాదిమంది నిర్వాసితులు గేట్ ముందు రోడ్డుపై బైఠాయించి పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ నేవీ గేట్‌లు వెంటనే తీయాలని, ఆధార్ కార్డు ఆధారంతో లోనికి పంపించాలని, జెట్టీ నిర్మాణం వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ప్యాకేజీలు వెంటనే క్లియర్ చేయాలి, మగవాళ్లతో సమానంగా మహిళలకు కూడా ప్యాకేజీ ఇవ్వాలని, నేవల్ బేస్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది నిర్వాసితులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శనలు



చోడవరం గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని పలు గ్రంథాలయాల్లో మంగళవారం పుస్తక ప్రదర్శనలు నిర్వహించారు. వీటికి పాఠకుల నుంచి విశేష స్పందన లభించింది.

ప్రజాశక్తి - చోడవరం

స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శనకు వివిధ పాఠశాలలు విద్యార్థులు, పాఠకులు విచ్చేసి పుస్తకాలను తిలకించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జి.తిరుమల కుమారి మాట్లాడుతూ పుస్తక పఠనం అనేది చాలా మంచి అలవాటు అని, పుస్తకాలు చదివి అత్యున్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. పోటీ పరీక్షలకు కావలసిన అన్ని రకాల పుస్తకాలు తమ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

కె.కోటపాడు : స్థానిక శాఖ గ్రంథాలయం వద్ద మంగళవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని విశ్రాంతి ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు ప్రారంభించారు. దేశ నాయకుల జీవిత చరిత్రలు, బాల సాహిత్యం, వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని తాళ్లపాలెం శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో జీవిత చరిత్రలు, పిల్లల కథలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఉంచారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సీనియర్స్ జూనియర్స్ విభాగాల్లో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఇందులో 112 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇందల మూసలినాయుడు, గ్రంథపాలకులు జి.మురళీకృష్ణ, చిన్ని భాస్కర్, ఉపాధ్యాయులు ప్రశాంతి, లోవలక్ష్మి, ధూన్నీ, నాయుడు, తాళ్లపాలెం, కశింకోట గ్రంథాలయాల అధికారులు కె.జగన్, ఎస్.వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : స్థానిక శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శనను పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి వి.కృష్ణారావు మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని చెప్పారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సబ్బవరం : స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పి.వి.రమణ ఆధ్వర్యంలో జరిగిన పుస్తక ప్రదర్శనలో ధరావత్తులు సేకరణ కార్యక్రమాన్ని సబ్బవరం గ్రామ సర్పంచ్ డి.ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వై.రాము, రామకృష్ణ, రామప్రసాదు, విద్యార్థులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానం పెరుగుతుందని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమునాయుడు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మంగళవారం అచ్యుతాపురం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం గ్రంథాలయ అధికారి దొడ్డి కోటేశ్వరావు ఆధ్వర్యాన ఏర్పాటు చేశారు. పుస్తక ప్రదర్శనను సందర్శించిన సోమునాయుడు మాట్లాడుతూ పుస్తక పఠనంతో గ్రామస్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు వచ్చే మార్పులు, గత చరిత్ర, రాబోయే కాలంలో జరిగే పరిణామాలు వంటి వాటిని తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైభవ రాజ్ నరేంద్ర మోహన్, సంతోష్ రేణుక, మేస్త్రీ భవాని, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ జనార్దన్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. .జనరల్ నాలెడ్జ్, నీతి కథలు, మహనీయుల జీవితచరిత్రలు, పోటీపరీక్షలు తదితర పుస్తకాలను అందుబాటులో ఉంచారు. పలువురు పాఠకులు, విద్యార్థులు పుస్తక పఠన చేశారు. కార్యక్రమంలో పీడీ కమల, గ్రంథాలయ చైర్మన్ అప్పలరాజు, గట్టెం నానాజీ, రమణమ్మ పాల్గొన్నారు. నక్కపల్లి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి గోవిందేశ్వరరావు ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు..ప్లాస్టిక్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు డిగ్రీ కళాశాల అధ్యాపకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.



కె.కోటపాడు గ్రంథాలయంలో...

చీడికాడ: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం చీడికాడ శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. దేశ నాయకుల జీవిత చరిత్రలు, బాలల సాహిత్యం, ఆంధ్రప్రదేశ్ చరిత్రతోపాటు పోటీ పరీక్షల పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమంలోలైబ్రేరియన్ ఎంఎస్ఎల్ జోగేశ్వరి, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

కోటవురట్ల : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో స్థానిక ఉన్నత పాఠశాల, కస్తూర్బా విద్యార్థులకు లాల్‌బహదూర్‌శాస్త్రి జీవితచరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.అలాగే పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు లైబ్రేరియన్ అప్పలనాయుడు తెలిపారు.

యోగా పోటీల్లో 'శ్రీకృష్ణ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- అనకాపల్లి : జిల్లాలోని చోడవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 35వ రాష్ట్రస్థాయి యోగాసనం ఛాంపియన్ షిప్-2022 పోటీల్లో తుమ్మపాల శ్రీకృష్ణ యోగ సెంటర్ విద్యార్థులు తమ సత్తా చాటారు. 50 నుంచి 60 సంవత్సరాల పురుషుల విభాగంలో బుదిరెడ్డి నరసింగరావు, మహిళల విభాగంలో బుదిరెడ్డి నాగమణి ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. 40 నుంచి 50 సంవత్సరాల విభాగంలో మార్టూరు పైడిరాజు ఏడవ స్థానం దక్కించుకున్నారు. శ్రీకృష్ణ యోగ సెంటర్ నుంచి 15 మంది పాల్గొనగా అందరూ బహుమతులు సాధించారు. వీరు ఈనెల 26 నుంచి 28 వరకు జరిగే యోగాసన జాతీయ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని యోగ సెంటర్ ఉపాధ్యాయులు బి.నరసింగరావు తెలిపారు. విజేతలను మాజీ సర్పంచ్ కర్రి బాబీ, నడిపల్లి గణేశ్వరరావు, మార్టూరు అజయ్, జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె.ఫణి భూషణ్ శ్రీధర్ తదితరులు అభినందించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవీఎంసీ 82వ వార్డు పరిధి చవితిన వీధిలో కార్పొరేటర్ మందపాటి సునీత, వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా రూ.30 లక్షలతో నిర్మిస్తున్న రహదారి, డ్రైనేజీ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానికులకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిఈ వేణుగోపాల్, ఈఈలు సుమిత్ర, కేదార్నాథ్, మాజీ కౌన్సిలర్ చవితిన కాంతం, వైసిపి నాయకులు కొండ్రపు సత్తిబాబు, చింత రాంజీ, చవితిన నూకరాజు, ఫాల్గుణ, చవితిన పెంటారావు, చంద్రం పాల్గొన్నారు.

పాతవలసలో క్రిస్మస్ వేడుకలు


ప్రజాశక్తి -కె.కోటపాడు : తోటి వారిపై కోపం, ఈర్ష్య ప్రదర్శించకుండా సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ప్రేమాభిమానాలు చూపమని క్రీస్తు చేసిన బోధనలు మానవాళి ఆదర్శనీయమైనవని టిడిపి మాడుగుల నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. మండలంలోని పాతవలస గ్రామంలో ప్రవచన దేవుని సంఘం ఆధ్వర్యంలో మంగళవారం యానివర్సిడే క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న పైలా సంఘస్తుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వాక్యోపదేశకులు డాక్టర్ పద్మ కుమార్, తిమోతి, సాల్మన్ రాజు, కె.కోటపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు ఎస్.మోజెస్, కె.భాస్కర్ జోసెఫ్, పాతవలస సర్పంచ్ జామి శ్రావణ్, జామి నారాయణ మూర్తి, మాజీ సర్పంచ్ బండారు నరసింహ నాయుడు, పైలా యువసేన అధ్యక్షులు సిమ్మ ప్రసాద్, సింగన్నదొర పాలెం సర్పంచ్ వెలగల పైడం నాయుడు, పిల్లల రమణ, ఎన్.ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రమాద స్థలాల పరిశీలన

ప్రజాశక్తి-కశింకోట : జిల్లాలోని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగే స్థలాలను అధికారులు మంగళవారం పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి వీర్రాజు మాట్లాడుతూ ఈ నెల 18న రోడ్డు భద్రత కమిటీతో వీటిపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, డిఎస్పి ఎస్‌వీఆర్ మూర్తి, వెహికల్ ఇన్‌స్పెక్టర్ విద్యా సాగర్, ఆర్ అండ్ బి డిఇ అశోక్ కుమార్, హైవే అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అంబలం పూజ

ప్రజాశక్తి-వడ్డాది : కార్తీక మాసం, అయ్యప్ప స్వాముల మాలాధారణ దీక్షలో భాగంగా బుచ్చయ్యపేట మండలం బంగారమెట్టలో సోమవారం రాత్రి అంబులం పూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాలధరణ వేసి స్థానిక ఎంపీటీసీ ఎల్లపు జగ్గారావు ఆధ్వర్యాన జరిగిన ఈ పూజలో పోతనపూడి అగ్రహారం, వీరవల్లి అగ్రహారం, వడ్డాది, బంగారు మెట్ట, లోపూడి, ఎల్‌బిపి.అగ్రహారం తదితర గ్రామాల నుండి సుమారు 200 మంది పైగా అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. గురు స్వాములు తమరాన దాసు, నక్క బుల్లిబాబు, గానుగుల సంతోష్‌ను సన్మానించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.



అంబలం పూజ చేస్తున్న ఎంపిటిసి జగ్గారావు తదితరులు

సొంత ఇంటి కలను నిజం చేసిన వైసిపి ప్రభుత్వం

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి - దేవరాపల్లి

పేదల సొంతింటి కలను వైసిపి ప్రభుత్వం నిజం చేసిందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని ముషిడిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీని మంగళవారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మంచి చేస్తుంటే ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాయని, అందుకే అడుగడునా అడ్డుపడుతూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి, జడ్పిటిసి కర్రి సత్యం, వైసిపి మండల అధ్యక్షులు బూరె బాబురావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు పరిశీలన

సబ్బవరం : మండలంలోని ఆరిపాక పంచాయితీ శివారు పెదయాతపాలెం గ్రామంలో జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు తుంపాల అప్పారావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలు తూతూ మంత్రంగా జరుగుతున్నాయని జనసేన నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పెదయాత పాలెం గ్రామంలో 75శాతం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు శరగడం ధూన్నీ లక్ష్మీరాణి, చొక్కాకుల గోవింద, వైసిపి మండల అధ్యక్షుడు కర్రి బాబు, నాయకులు కోటాన రాము, బోకం రామునాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి, వడ్డాది అప్పలరాజు, కాపుశెట్టి శేషుబాబు, పల్లా కృష్ణ, బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, ఎల్ల నాయుడు, ఉప సర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు'

ప్రజాశక్తి- కశింకోట

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మండలంలోని నూతన గుండు పాలెంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంకా పరిష్కారం కాని సమస్యలను తెలుసుకున్నానని, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తానని చెప్పారు. జగనన్న గృహాల్లో అవినీతికి తావు లేదని, జనసేన పార్టీ దీనిపై తప్పుడు ప్రచారాలు చేసి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మీ, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, వైస్ ఎంపీపీ నమ్మి మీనా గణేష్, సర్పంచ్‌లు కలగా గున్నయ్యనాయుడు, కలిగెట్ల నూకరత్నం, వైసిపి నాయకులు మళ్ల బుల్లిబాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, మలసాల కిషోర్, కలిగెట్ల నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని ముషిడిపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని శివారు గ్రామాలు రావాడపాలెం, కొల్లివీధిలో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంటింటికి మంచినీటి కుళాయి ఏర్పాటు, డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించారు.

కేంబ్రిడ్జ్ పాఠశాలలో బాలల దినోత్సవం

ప్రజాశక్తి- కశింకోట : స్థానిక కేంబ్రిడ్జ్ స్పేస్ పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న అమలాపురం భాష్యం స్కూల్ హెచ్‌ఓడి వీరభద్రరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ విల్సన్ కోవిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని ఆరిపాకలో ఉన్న షిరిడీ సాయిబాబా ఆలయ పదో వార్షికోత్సవ తీర్థ మహోత్సవం ఆలయ నిర్వాహకులు మళ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ధూప దీప నైవేద్యాలతో పూజలు చేశారు. కోలాటం, తప్పటగుళ్ళు, చిటికెల భజనలు, సాము గరిడీలు వంటి సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళా వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నమెంట్ నిర్వహించారు. భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. కొప్పాక శేషు, శరగడం నాగేష్ షర్మిల, బండారు వెంకటరమణ మంగ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బోకం రాము నాయుడు, కోటాన రాము, సబ్బవరపు నారాయణ మూర్తి, చొక్కాకుల గోవింద్, కాపుశెట్టి శేషుబాబు, పల్లా కృష్ణ, వడ్డాది అప్పలరాజు, శరగడం రాము, చొక్కాకుల గోవిందు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

ప్రజాశక్తి-వడ్డాది : అనారోగ్యంతో మృతి చెందిన సినీ, బుల్లితెర నటుడు బత్తుల సత్తిబాబు అంతిమ సంస్కారాలు మంగళవారం వడ్డాదిలో నిర్వహించారు. సత్తిబాబు ఏకైక కుమార్తె ప్రవిత తండ్రికి తలకొరివి పెట్టి అంతిమ సంస్కారాలు నిర్వహించింది. సత్తిబాబుకు భార్య స్వప్న, కుమార్తె ప్రవిత మాత్రమే ఉన్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీరాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి -యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపాలిటీ 20వ వార్డు పరిధి పెద్దపల్లిలో విజయ వీరాంజనేయ స్వామి ఆలయ 20వ వార్షికోత్సవం శ్రీవిజయ మారుతి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, కౌన్సిలర్లు దాసరి కుమార్, దుంగ అచ్చుతరావు, టిడిపి మండల అధ్యక్షులు బొద్దపు రమణ పాల్గొన్నారు.

అసంపూర్తిగా 'సంపద' కేంద్రాలు

- నిర్మాణ పనుల్లో నిండా నిర్లక్ష్యం
- పూర్తిచేసేందుకు కానరాని చర్యలు



కొత్తకోటలో మధ్యలో నిలిచిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం

ప్రజాశక్తి- కొత్తకోట : గ్రామాల్లో పారిశుధ్య పరిరక్షణతోపాటు, గ్రామ పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలన్న ఉద్దేశ్యంతో ప్రారంభించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్మాణ పనులు అంసపూర్తిగానే నిలిచిపోయాయి. మూడేళ్ల కిందట స్వచ్ఛభారత్ సాకారం లక్ష్యంతో ఉపాధి నిధులతో వీటి నిర్మాణం చేపట్టారు. అయితే నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం, ప్రస్తుత ప్రభుత్వ ప్రాధాన్యతాంశాల్లో ఇవి లేకపోవడం వంటి కారణాలతో వీటిని పూర్తిచేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో అసంపూర్తిగానే నిలిచి పోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాలో 24 మండలాల్లో 645 పంచాయతీలు ఉండగా, 480 పంచాయతీలకు చెత్త సంపద కేంద్రాలను మంజూరు చేశారు. మరో 44 నూతన పంచాయతీలకు కూడా చెత్త సంపద కేంద్రాలు నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి కల్పించింది అయితే 200 చెత్త సంపద కేంద్రాల నిర్మాణం వివిధ దశల్లో ఉండగా, మిగతా కేంద్రాల పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న రీతిలో ఉండిపోయాయి. జనాభా ప్రాతిపదికన ఒక్కో సంపద కేంద్రానికి రూ. నాలుగు లక్షల నుంచి 10 లక్షల వరకూ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు వెచ్చించి నిర్మాణాలు చేపట్టారు. అట్టహాసంగా ప్రారంభించిన ఈ నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయి పోవడంతో ప్రజాధనం వృధా అయ్యిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

రావికమతం మండలంలో 20 సంపద కేంద్రాలు మంజూరు చేయగా, నేటికీ ఒక్కటంటే ఒక్కటైనా పూర్తి కాలేదు. గ్రామాల్లో ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించడంతోపాటు సేకరించిన చెత్తతో సేంద్రియ ఎరువులు తయారుచేసి రైతులకు తక్కువ ధరలకు విక్రయించి తద్వారా వచ్చిన ఆదాయాన్ని పంచాయతీలకు అందజేయడం ద్వారా బహుళ ప్రయోజనాల లక్ష్యంతో వీటిని చేపట్టారు. ప్రస్తుతం జగనన్న స్వచ్ఛ సంకల్ప పథకంలో ప్రచారం చేస్తున్నారే తప్ప, వాటి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయక పనులు పూర్తిచేసే చర్యల్లోనూ నిండా నిర్లక్ష్యం, అలసత్వం కనిపిస్తోంది.

కార్పెంటర్ షెడ్‌లో అగ్నిప్రమాదం - రూ.లక్ష ఆస్తి నష్టం



బూడిదైన సామగ్రి

ప్రజాశక్తి- గొలుగొండ : మండలంలోని మేజర్ పంచాయతీ ఏఎల్‌పురం గ్రామంలో ఓ కార్పెంటర్ షెడ్‌లో మంగళవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. స్థానిక బ్రహ్మంగారి వీధిలో నివాసముంటున్న దిగుమూర్తి గణేష్ వృత్తిరీత్యా వడ్రంగి పని. ఫర్నిచర్ తయారీ పనులను ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగించుకుని షెడ్‌ను మూసేశారు. అర్ధరాత్రివేళ షెడ్డులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి ఖరీదైన వడ్రంగి యంత్రాలు, పనిముట్లు అగ్నికి ఆహుతయ్యాయని బాధితుడు తెలిపాడు. వేప, నేరేడు కలపతో పాటు వేల రూపాయల విలువ చేసే ఫర్నిచర్ బూడిదైందని,ఇనుప రేకులతో నిర్మించుకున్న షెడ్డు పాక్షికంగా దెబ్బతిందని వాపోయాడు.ఈ ప్రమాదంలో. సుమారు లక్ష ఆస్తినష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు..

జలజీవన్ మిషన్ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న సర్పంచ్, ఇంజనీరింగ్ అధికారులు

ప్రజాశక్తి - రావికమతం : కౌగుంట గ్రామంలో రూ. 41లక్షలతో నిర్మించిన జలజీవన్ రక్షిత మంచినీటి పథకం, పరిసర ప్రాంతాలను గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం డిఇఇ .జి.శివకృష్ణ, ఎఇ సుజాత, సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు మంగళవారం పరిశీలించారు. గ్రామంలో మంచినీటి కొరత తీర్చడానికి ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందించేందుకు ప్రభుత్వం 20వేల లీటర్ల సామర్థ్యంతో రక్షిత మంచినీటి పథకం టాంక్‌ను ఏర్పాటుచేయనుందన్నారు. టాంక్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.కాగా జలజీవన్ మిషన్ పథకం కింద. ఇప్పటికే కొమిర, తోటకురపాలెం తదితర గ్రామాలలో 80శాతం పనులు పూర్తయ్యాయని. గొంప, కవగుంట తదితర గ్రామాలలో త్వరలో పనులు ప్రారంభిస్తామని డిఇ శివకృష్ణ తెలిపారు.

ఆర్‌డిఒగా జయరాం

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ అధికారిగా హెచ్‌వివి జయరాం మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. టెక్కలి రెవిన్యూ డివిజన్ అధికారిగా పనిచేసిన ఆయన నర్సీపట్నం ఆర్‌డిఒ బదిలీపై వచ్చారు. 1995 గ్రూప్ వన్ అధికారిగా ప్రభుత్వ విధుల్లో చేరిన జయరాం, వివిధ హోదాల్లో పని చేశారు. కొత్త ఆర్‌డిఒకు స్థానిక కార్యాలయ ఉద్యోగులు స్వాగతం పలికారు.రెవిన్యూ డివిజన్ పరిధిలో సమస్యల పరిష్కారానికి సిబ్బంది, ప్రజల సహకారంతో కృషి చేస్తానని కొత్త ఆర్‌డిఒ జయరాం అన్నారు.

నిరుపేద ఇల్లు కూల్చేయడం దుర్మార్గం



బాధితులతో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని కొత్త ఎల్లవరం చెరువు దగ్గర కూల్చివేసిన మహిళ ఇల్లును సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, మండల కార్యవర్గ సమితి సభ్యులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు గృహ సౌకర్యం కల్పిస్తామని ఒకవైపు ముఖ్యమంత్రి ప్రకటిస్తుంటే, మరో పక్క కొత్త ఎల్లవరం చెరువును ఆనుకొని ఉన్న మూడు కుటుంబాలు ఇల్లు, గుడిని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రెవెన్యూ సిబ్బంది, పోలీస్ యంత్రాంగంతో వచ్చి కూల్చేయడం దారుణమన్నారు. ఒక నిరుపేద మహిళ బోరున విలపించినా, కర్కశంగా ఆమె ఇంటిని కూల్చేయడంతో రోడ్డున పడిన ఆ కుటుంబం గుడిలో తలదాచుకోవాల్సిన దుస్థితి కల్పించారన్నారు.

30ఏళ్లుగా నివాసముంటూ, ప్రభుత్వపరంగా అన్ని గుర్తింపు కార్డులున్నప్పటికీ, మహిళ ఇంటిని కూల్చేయడం దుర్మార్గమని, దీనిపై తక్షణమే ప్రభుత్వ అధికారులు, స్థానిక సర్పంచ్, ఎమ్మెల్యే స్పందించి, నిరుపేద మహిళలకు ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు ఎటువంటి నోటీసులు, భరోసా ఇవ్వకుండా రోడ్డు మీదకి నెట్టేసిన రెవెన్యూ సిబ్బందిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యాన ఆందోళన చేపడతామన్నారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేకా సత్యనారాయణ, మండల కార్యదర్శి మేకా భాస్కరరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు జి రాధాకృష్ణ, కార్యవర్గ సమితి సభ్యులు, మాజీ ఎంపిటిసి శెట్టి పైడియ్య, పైల మాణిక్యం పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత విఆర్‌ఒలదే



మాట్లాడుతున్న తహశీల్దార్ సోమశేఖర్

ప్రజాశక్తి -కోటవురట్ల : గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు పరిరక్షించాల్సిన బాధ్యత గ్రామ రెవెన్యూ అధికారులదేనని తహశీల్దార్ సోమశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మ్యుటేషన్ సహా అన్నిపెండింగ్ ఫైల్స్ పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు, జగనన్న కాలనీలకు కేటాయించిన స్థలాలు తిరస్కరించిన, మరణించిన వారి జాబితా పొందుపరచాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలు పరిశీలించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదాముకు స్థలం 32 సెంట్లు ప్రభుత్వ స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు, నీటి తీరువా వసూళ్లపై శ్రద్ధ చూపాలన్నారు, కార్యక్రమంలో ఆర్ఐ రవి, మండల సర్వేయర్ ప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గం



ఎంపిడిఒకు కార్యవర్గ వివరాలు ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ప్రజాశక్తి- కోటవురట్ల : మండలంలో గ్రామ సచివాలయ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం జరిగింది. అధ్యక్షునిగా డిఎల్ నరసింహారావు ఎంపిక కాగా, కార్యదర్శిగా స్వామి నాయుడు, కోశాధికారిగా సంతోషి, సహాయ కోశాధికారిగా మౌనిక కమల, సమన్వయకర్తగా రవిని ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గాన్ని ఎంపిడిఒ చంద్రశేఖర్ అభినందించారు

చెత్త సేకరణకు ట్రై సైకిళ్ల పంపిణీ



ట్రైసైకిళ్లు అందజేస్తున్న నేతలు, అధికారులు

ప్రజాశక్తి-గొలుగొండ : స్వచ్ఛ సంకల్పలో భాగంగా గ్రామ పంచాయతీలకు చెత్త సేకరణ కోసం ట్రై సైకిళ్లను మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, జెడ్‌పిటిసి సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కలు సత్యనారాయణ అందచేశారు. గ్రామ పంచాయతీలకు 35 సైకిళ్లు మంజూరు కాగా, మొదటి విడతగా 10 సైకిళ్లను పంపిణీ చేశారు. వీటి ద్వారా గ్రామాలలో తడి పొడి చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలించనున్నట్లు ఇఒపిఆర్‌డి రఘురాం తెలిపారు. కార్యక్రమంలోఎంపిడిఒ డేవిడ్‌రాజు, సర్పంచులు అప్పారావు, పత్తి రమణ, జువ్వల లక్ష్మీ, పెదిరెడ్ల అప్పలనాయుడు, జాగు రామకృష్ణ, చీడిగుమ్మల ఎంపిటిసి లెక్కల అప్పలనాయుడు, సర్పంచ్ చిన్నబ్బాయి, సచివాలయ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

మభ్య పెట్టి లబ్ధి పొందే యోచన

ప్రజాశక్తి- నర్సీపట్నం రూరల్ : కేవలం ఇంటిస్థలాన్ని ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇస్తున్న ఇల్లును కూడా తన ఖాతాలో వేసుకోని ప్రచారం చేసుకుని డబ్బాలు కొట్టుకుంటూ ప్రచారం చేసుకుంటోందని బిజేపి నేత గాదే శ్రీనివాసరావు ఆరోపించారు. ఇళ్లస్థలాల కేటాయింపులోనూ బోలెడన్ని అక్రమాలు ఉన్నాయని మండిపడ్డారు. దీనిపై ప్రశ్నిస్తే విపక్షమైనా, ఇంకెవరైనా దాడులు చేస్తున్నారన్నారు.

అక్కడ మూడు...ఇక్కడ ముప్పై!

- అంతుపట్టని టమోటా ధరలు
- రైతు, వినియోగదారుడు ఇద్దరికీ నష్టమే



మార్కెట్‌లో టమోటా విక్రయిస్తున్న మహిళా వ్యాపారి

ప్రజాశక్తి -కోటవురట్ల: రాష్ట్రవ్యాప్తంగా టమోటా ధర పతనమై, రైతులు గగ్గోలు పెడుతుంటే, గ్రామీణ ప్రాంతాలకు వచ్చేసరికి వినియోగదారులకు మండిపోయే ధరతో ఇవి అందుబాటులో ఉండడంపై పలువురు విస్తుపోతున్నారు. దళారులు, వ్యాపారుల పుణ్యమాని, టమోటా విస్తారంగా పండే జిల్లాలలో కిలో రూ.మూడుకూడా పలకడం లేదని రైతులు గగ్గోలు పెట్టే పరిస్థితులుండగా, వినియోగదారుని వద్దకు వచ్చే సరికి దుకాణాల వద్ద కిలో రూ. 30 వరకు అమ్మడం పట్ల తీవ్ర ఆందోళన ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు, ప్రధానంగా కోటవురట్ల మండలానికి తుని నర్సీపట్నం ప్రాంతాల నుండి దళారులు టమోటాలు, ఇతర కూరగాయలను తీసుకొచ్చి వ్యాపారులకు అందజేస్తారు, అయితే ఇక్కడ వ్యాపారులు మాత్రం కిలో టమోటాను రూ.30లకు అమ్ముతున్నారు. రవాణా ఛార్జీల పేరు చెపి వినియోగదారులను దోచుకుంటున్న వైనంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు, దళారులు ఇష్టారాజ్యంగా ధరలను తమ అదుపులోకి తెచ్చుకుని, రైతుల నుంచి తక్కువ ధరకు కొనడం, వినియోగదారులకుదాదాపు పదిరెట్లు అధిక ధరలకు విక్రయిస్తున్నా, వారిని నియంత్రించడంలో ప్రభుత్వం, అధికారుల వైఫల్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సూపర్‌స్టార్ కృష్ణ మృతికి సంతాపం



శ్రద్ధాంజలి ఘటిస్తున్న అభిమానులు

ప్రజాశక్తి -మాడుగుల : ప్రముఖ సినీ నటుడు, సూపర్ స్టార్ కృష్ణ మృతికి ఆయన అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు మాడుగులలోని కృష్ణ అభిమానులు స్థానిక బస్టాండ్లో మంగళవారం సంతాప సభ నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపిపి పెదబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు పెమామాల్ల వెంకటరావు, కృష్ణ అభిమానులు దంగేటి సూర్యారావు, గౌరీపట్టపు జగన్నాథరావు, రాఖీ శ్రీను, ఎలమంచిలి అప్పారావు, ఎన్‌వి రమణ, గొలజావు ఈశ్వరరావు, దంగేటి శ్రీను, పుట్ట బలరాం, టైలర్ నాయుడు, సుంకరి అప్పారావు, కోళ్ల చిన్న, కోళ్ల శ్రీను, కోన నాగేశ్వరరావు తదితరులు పాల్గొని సంతాపం ప్రకటించారు.

ప్రభుత్వ భూమిలో ఆక్రమణల తొలగింపు



ఆక్రమణలను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : మండలంలోని కొరుప్రోలు గ్రామంలో ప్రభుత్వ భూమిలో ఆక్రమణను రెవెన్యూ సిబ్బంది తొలగించారు. మంగళవారం ఉదయం స్థానిక తహశీల్దారు శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సర్వే నెంబరు 252 కల్లు గీతుల వద్ద కొంతమేర ఇనుప స్తంభాలతో కంచే వేసిన ప్రాంతానికి రెవెన్యూ అధికారులు వచ్చారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన దిమ్మ, కంచెను తలయారీల సహాయంతో తొలగించి పంచాయితీకి అప్పగించారు. గతంలో ఇదే ప్రాంతంలో ఓ మతానికి చెందిన బొమ్మను ఏర్పాటు చేయడం వివాదాస్పదమయింది. స్పందించిన రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయంతో దానిని తొలగించారు. మరల ఆక్రమణదారులు కంచె వేయడంతో తొలగించారు. గతంలో ఈ స్థలాన్ని ఇళ్ళస్థలాలకై పేదలు ఆక్రమించగా, కేసు నమోదు చేశారు. ప్రస్తుతం అది కోర్టు పరిధిలో ఉంది. తరచూ ఇదే స్థలంలో ఆక్రమణలు తొలగించడం అధికారులకు నిత్యకృత్యమైన పనిగా మారింది. కాగా ఈ సమస్య తలెత్తకుండా ఉండాలంటే, ఈ స్థలంలో కల్యాణ మండపం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

కాలేజీ సమస్యలపై ఆర్ఐఒకు వినతి



ఆర్ఐఒకు వినతిపత్రం ఇస్తున్న ప్రిన్సిపల్

ప్రజాశక్తి- కొత్తకోట : కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరింత మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరుతూ విశాఖ ఉమ్మడి జిల్లా ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆర్.సత్యనారాయణకు విన్నవించినట్లు కొత్తకోట కళాశాల ప్రిన్సిపాల్ సాయికుమార్ తెలిపారు. మంగళవారం విశాఖలోని ఆర్ఐఒ కార్యాలయానికి వెళ్లి, పలు సమస్యలపై వినతిపత్రం అందించమన్నారు. ఈ సందర్భంగా త్వరలోనే కళాశాలను సందర్శించి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి సిపార్సు చేస్తున్నట్లు ఆర్ఐఒ సత్యనారాయణ హామీనిచ్చారని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యా బోధన, పరీక్షల నిర్వహణ, అకడమిక్ సబ్జెక్ట్ మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారన్నారు. ప్రిన్సిపల్ సాయికుమార్‌తో పాటు అధ్యాపకురాలు రమాదేవి, కార్యాలయ సిబ్బంది ఐ విశ్వనాథ్ ఆర్ఐఒను కలిసిన వారిలో ఉన్నారు.

593వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు



దీక్షల్లో కూర్చున్న సిఐటియు కంచరపాలెం జోన్ నాయకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం) : ప్రధాని మోడీ విశాఖ వచ్చినప్పటికీ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని ప్రకటించకుండా, అసలు ఏ విషయమూ చెప్పకుండా మోసగించి వెళ్లిపోయారని సిఐటియు కంచరపాలెం జోన్ ప్రధాన కార్యదర్శి ఒ.అప్పారావు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 593వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు కంచరపాలెం జోన్ నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యను నిలుపుదల చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించడం దుర్మార్గమన్నారు. సుమారు లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎన్నో పోరాటాల ఫలితంగా ప్రభుత్వ రంగంలో ఏర్పాటైందన్నారు. ప్లాంట్ మరింత లాభాల్లో నడిచే విధంగా సొంత గనులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్.రామ్‌గోపాల్, ఒమ్మి అప్పలరాజు, బి.సింహాచలం, ఎం.ఈశ్వరరావు, టి.అప్పలరాజు, ఎ.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో నర్సీపట్నం విద్యార్థుల ప్రతిభ



పతకాలను సాధించిన విద్యార్థులతో కోచ్ చిన్న

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: రయాన్ ఆర్వైయు షాటోకాన్ కరాటే పోటీలలో నర్సీపట్నం కరాటే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు .ఈనెల 13న పశ్చిమగోదావరి జిల్లా తణుకులోని లోకాపు కల్యాణమండపంలో జరిగిన పోటీలలో నర్సీపట్నం ఆర్‌పి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నుంచి పలువురు క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా, కె. పూర్ణిమ, ఆర్.హేమంత్, ఎం.దీక్షిత్, ఎల్.శోభిత్, కె. ప్రత్యుమ్న బంగారు పతకాలను, బి. మోక్షిత, కె . యశస్వి, కె .ప్రేమ్ కుమార్ రజత పతకాలను, ఎ.మనోజ్ కుమార్ కాంస్య పతకాలను సాధించారనికోచ్ ఆర్. చిన్న తెలిపారు. పతకాలను సాధించిన క్రీడాకారులకు పుష్పగుచ్ఛాలను అందించి, అభినందించారు.

ఎంవిఆర్ ఆర్థిక సాయంతో

వృద్ధులకు ఉచిత తీర్థయాత్ర



బస్సు యాత్ర ప్రారంభిస్తున్న ఎంవిఆర్ ట్రస్ట్ ప్రతినిధులు

ప్రజాశక్తి -మాడుగుల : అనకాపల్లికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, అతని ఆర్థిక సాయంతో పేదలకు ఉచిత తీర్థయాత్రలు కొనసాగుతున్నాయి. మంగళవారం మాడుగులలో ఈ బస్సు యాత్ర ప్రారంభమైంది అన్నవరం, సింహాచలం, కనకమహాలక్ష్మి దేవాలయం తదితర ఆలయాలకు 60 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచిత దర్శనం కోసం తీసుకెళుతున్నారు. వారికి ఉచిత రవాణాతో పాటు అల్పాహారం, భోజన సదుపాయాలను కల్పిస్తున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు వయోవృద్ధులకు తీర్థయాత్రల సందర్శనకు బస్సులు, ఇతర సౌకర్యాలు ఏర్పాటుతోపాటు గ్రామీణ ప్రాంతాలలో జీర్ణావస్థలో ఉన్న దేవాలయాలు పునరుద్ధరించేందుకు ఆర్థిక సహాయం, జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు, యువతకు క్రీడా సామగ్రి పంపిణీ నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులను ఆదుకునేందుకు ఈ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎంవిఆర్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఉపాధి కల్పిస్తున్నారు. త్వరలో ప్రారంభించనున్న ఎంవిఆర్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామంటున్నారు. నిర్వహించనున్నారు. మంగళవారం మాడుగులలో ప్రారంభించిన బస్సు యాత్రలో సంస్థ మాడుగుల ఇన్‌ఛార్జి గుంపాన అప్పలనాయుడు, ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

సిపిఎంకు రూ.15 వేలు విరాళం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వార్తా, సాహితీ స్రవంతి నాయకులు కీర్తిశేషులు ఎవి.రమణారావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి ఎవి.పద్మావతి, కుమారులు కలిసి సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావుకు రూ.15 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ రమణారావు, ఆయన సతీమణి పద్మావతి సిపిఎం పార్టీలోనూ, ప్రజా సంఘాల్లోనూ చురుకుగా పనిచేస్తూ వందలాది మందిలో చైతన్యం నింపారన్నారు. రమణారావు ఆకస్మిక మరణం సిపిఎం పార్టీకి, ప్రజాసంఘాలకు తీరని లోటు అన్నారు. పార్టీ కోసం, ప్రజా సంఘాల కోసం ప్రతి ఏటా వారి కుటుంబ సభ్యుల నుంచి విరాళాలను సేకరించి రమణారావు అందజేస్తుండేవారిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం కోసం నిరంతరం పనిచేసే రమణారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం సిపిఎం కార్యకర్తల, ప్రజాసంఘాల సభ్యుల కర్తవ్యమని ఈ సందర్భంగా కృష్ణారావు అన్నారు.

351వ రోజుకు మత్స్యకారుల నిరసన



ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

ప్రజాశక్తి -నక్కపల్లి : హెటిరో పైప్‌లైన్ పూర్తిగా తొలగించాలని మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. పైప్‌లైన్‌కు వ్యతిరేకంగా మత్స్యకార జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు మంగళవారం 351వ రోజుకు చేరుకున్నాయి. పైప్‌లైన్‌కు వ్యతిరేకంగా శిబిరం వద్ద మత్స్యకారులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. మత్స్యకారుల జీవన అభివృద్ధికి నష్టం కలిగించే పైప్‌లైన్‌'ఁ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనసేనవిశాఖపట్నం రూరల్ ప్రోగ్రాం కమిటీ మెంబర్ పిక్కి స్వామి,మత్స్యకార నాయకులు చేపల సోమేష్, మైలపల్లి జాను, కోడ కాశీరావు, గోసల స్వామి, మైలపల్లి శివాజీ, కొత్తాల జగ్గా, చొక్కా అప్పారావు పాల్గొన్నారు.

నేడు కోనాంలో గడపగడపకూ..

ప్రజాశక్తి- చీడికాడ: మండలంలోని కోనాం గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొంటారని వైసిపి మండల కన్వీనర్ గొల్లవెల్లి రాజబాబు, యూత్ అధ్యక్షుడు స్వామినాయుడు తెలిపారు.నేతలతోపాటు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

బిర్సా ముండాకు ఘన నివాళి



గొలుగొండలో మాట్లాడుతున్న జెడ్‌పిటిసి గిరిబాబు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని కేడీపేట అల్లూరి పార్కులో బిర్సాముండా జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపిటిసి సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి బిర్సాముండాకు పూలమాలలు వేసినివాళులర్పించారు. బ్రిటిష్ వలసవాదంపై తిరుగుబాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధునిగా,ం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్‌లో చిత్రపటం పెట్టడం ద్వారా ప్రత్యేక సత్కారం పొందిన ఏకైక ఆటవిక జాతుల నాయకుడిగా బిర్సా ముండా గుర్తింపు పొందారని కొనియాడారు.. కార్యక్రమంలో ఏఎల్‌పురం సర్పంచ్ లోచల సుజాత, ఎంపిటిసిలు ప్రసాద్, కృష్ణ, రామకృష్ణ, డిటిడబ్ల్యూ. వి.శిరీష, గిరిజన సంఘం నాయకులు కల్యాణ్, కన్నంరెడ్డి, వార్డెన్లు ఈశ్వర్, శిరీష పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ చట్ట సవరణపై పోరాటం



అనకాపల్లిలో నివాళులర్పిస్తున్న రైతుకూలీ సంఘం నేతలు

అనకాపల్లి : అటవీ సంరక్షణ చట్టాన్ని సవరించేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేకుంటే పెద్దఎత్తున పోరాటం చేస్తామని ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్‌రావు అన్నారు. మండలంలోని మామిడిపాలెం గిరిజన కాలనీ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద గిరిజన హక్కుల కోసం పోరాడిన స్వాతంత్ర సమర యోధుడు బిర్సా ముండా 147వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మోహన్‌రావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులు నాడు గిరిజనులపై సాగించిన దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా పోరాడినట్లు చెప్పారు. నేటి బిజెపి పాలకులు అడవులను, సహజ సంపదలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు చట్టాలను సవరిస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు గిరిజన స్మారక సంఘం, రైతు కూలీ సంఘం నాయకులు కొండపల్లి దేవుడు, వెంగల నరసింగరావు, కె.రామయ్య, కృష్ణ పాల్గొన్నారు.